

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 24-08-2025 | సంపుటి - 24 | సంచిక - 107 | రూ : 4 | పేజీలు: 8


'ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించిన

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు
- ఓట్ల చోరీని అడ్డుకుందామని రేవంత్ రెడ్డి పిలుపు




2లో



## డమ్మీలు, వీక్ గా ఉండే వాళ్లను పెడితే ప్రభుత్వం, పార్టీ నష్టపోతాయి

- పార్లమెంట్ కమిటీల కూర్పుపై టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం
- వైసీపీ ఒక విష వృక్షం అంటూ చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- తప్పుడు ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కమిటీల్లో బలమైన నేతలకే అవకాశం ఇవ్వాలని, డమ్మీలకు చోటివ్వొద్దని స్పష్టం
- ప్రభుత్వ మంచి పనులపై చర్చ జరగకుండా వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపణ

"పార్లమెంట్ నియోజకవర్గ కమిటీల నియామకం అత్యంత పాదర్శకంగా, పకడ్బందీగా జరగాలి. కమిటీ నియామకంలో సోషల్ రీఇంజనీరింగ్ జరగాలి. అన్ని వర్గాలకు, బలమైన నేతలకు అవకాశం ఇవ్వాలి. మొహమాటాలకు పోయి డమ్మీలను, బలహీనమైన వారిని పార్లమెంట్ నియోజకవర్గ కమిటీల్లో పెడితే పార్టీకి, ప్రభుత్వానికి తీవ్ర నష్టం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ నేతలను గట్టిగా హెచ్చరించారు. పార్లమెంట్ కమిటీల నియామకం అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా జరగాలని, చురుగ్గా పనిచేసే బలమైన నేతలకే అవకాశాలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీల కూర్పుపై చంద్రబాబు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి 75 మంది ముఖ్య నేతలు, పార్లమెంట్ కమిటీల ఏర్పాటు కోసం నియమించిన త్రిసభ్య కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ,

తరువాయి 2లో

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి..



2లో

- కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి
- హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ
- రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ




## పారిశుద్ధ్య కార్మికులకు కోటి రూపాయల బీమా.. సీఎం చారిత్రక నిర్ణయం

- మున్సిపల్ కార్మికుల కోసం కొత్త ఆరోగ్య, ప్రమాద బీమా పథకం
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పెద్దాపురంలో ప్రారంభం
- శాశ్వత ఉద్యోగులకు కోటి రూపాయల వరకు ప్రమాద బీమా కవరేజ్
- రాష్ట్రవ్యాప్తంగా 55 వేల మందికి పైగా కార్మికులకు లబ్ధి
- యాక్సిస్ బ్యాంకుతో కలిసి శాలరీ ఖాతాల ద్వారా అమలు
- కార్మికుల పిల్లల చదువుకు 8 లక్షల వరకు ఆర్థిక సాయం



2లో

అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు

## ప్రధాని మోదీ భారీ టార్గెట్

- రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు
- ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
- 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
- సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి
- త్వరలో గగన్‌యాన్, భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం



## హైదరాబాద్ వచ్చేయండి..

ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో

2లో

"వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని

## భూస్థాపితం చేయాలి

- పెద్దాపురంలో సీఎం చంద్రబాబు పర్యటన
- వైసీపీ చేసేవి విష రాజకీయాలంటూ విమర్శలు
- ఫేక్ ప్రచారాలే వైసీపీ సిద్ధాంతం అని ఆగ్రహం



2లో

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

: పొన్నం ప్రభాకర్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి

2లో

## మంచి మిత్రుడిని కోల్పోయాను

: బండారు దత్తాత్రేయ భావోద్వేగం



2లో

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి: పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంఛార్జ్‌గా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు. నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలి: కిషన్ రెడ్డి డిమాండ్

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మంచి మిత్రుడిని కోల్పోయాను : బండారు దత్తాత్రేయ భావోద్వేగం

**హైదరాబాద్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిద్ధాంతాలు వేరైనా సురవరం తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడని, ఆయనను కోల్పోవడం వ్యక్తిగతంగా తీరని లోటని ఆవేదన చెందారు. సురవరం భౌతికకాయానికి దత్తాత్రేయ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ సురవరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. "విద్యార్థి దశ నుంచే నాయకుడిగా ఎదిగి, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి చేరారు. తాను నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి తుదిశ్వాస విడిచే వరకు పోరాటం సాగించారు. నల్గొండ ఎంపీగా పార్లమెంటులో ప్రజా సమస్యలపై ఆయన గళం వినిపించిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని కొనియాడారు. సురవరం లోతైన పరిజ్ఞానం, నీతి, నిజాయతీ కలిగిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. రాజకీయంగా భిన్న ధ్రువాలైనా తమ మధ్య ఎంతో స్నేహపూర్వక వాతావరణం ఉండేదని దత్తాత్రేయ తెలిపారు. "ఆయన విమర్శలు ఎంతో సున్నితంగా, హుందాగా ఉండేవి. ఎన్నో అంశాలపై నాతో చర్చించి, పరిష్కార మార్గాలు కూడా సూచించేవారు. నేను ఆహ్వానించిన ప్రతిసారీ 'అలై బలై' కార్యక్రమానికి హాజరయ్యేవారు. అలాంటి మంచి స్నేహితుడిని కోల్పోవడం చాలా బాధగా ఉంది" అని భావోద్వేగానికి గురయ్యారు. సురవరం ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు దత్తాత్రేయ పేర్కొన్నారు.

## హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

* **ఓపెన్ ఏఐకి హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమన్న కేటీఆర్**
* **భారత్ లో తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నపం**

**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్ ఏఐ' భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు (AI) వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు. భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలనుకుంటున్న ఓపెన్ ఏఐ వంటి సంస్థలకు హైదరాబాద్ సరైన ప్రవేశ ద్వారమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ హైదరాబాద్‌లో ఉందని ఆయన నొక్కి చెప్పారు. టీహబ్, వీహబ్, టీవర్క్స్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) వంటి అగ్రశ్రేణి సంస్థలను ప్రస్తావిస్తూ, ఈ వాతావరణం ఓపెన్ ఏఐ కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ఏడాది చివర్లోగా భారత్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఓపెన్ ఏఐ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేటీఆర్ ఆహ్వానం నేపథ్యంలో, సంస్థ తన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

**ఢిల్లీ :** భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.



## 'ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఓట్ల చోరీ' లోగోను ఆవిష్కరించారు. ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలో ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను విడుదల చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీని అడ్డుకుందామని, రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతునిద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## డమ్మీలు, వీక్ గా ఉండే వాళ్లను పెడితే ప్రభుత్వం, పార్టీ నష్టపోతాయి

(మొదటిపేజీ తరువాయి)

కమిటీల నియామకంలో సామాజిక సమీకరణాలు (సోషల్ రీఇంజనీరింగ్) కచ్చితంగా పాటించాలని, అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించాలని దిశానిర్దేశం చేశారు. అధికారంలో ఉన్నామన్న భావనతో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిగా నాశనం చేసిందని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని తాము సంక్షేమాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నామని చంద్రబాబు తెలిపారు. "సూపర్ సిక్స్ అని చెప్పాం.. చెప్పినట్టే అన్ని పథకాలను అమలు చేస్తూ సూపర్ హిట్ చేశాం. ఏడాది కాలంలోనే మ్యానిఫెస్టోలోని అనేక హామీలు నెరవేర్చడంతో ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది" అని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో వైసీపీపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రతిపక్షం కాదని, అదొక విష వృక్షం అని అభివర్ణించారు. "తప్పుడు ప్రచారాలనే రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకుని వారు రోజువారీ రాజకీయం చేస్తున్నారు. అమరావతి మునిగిపోయిందని, ప్రకాశం బ్యారేజ్ గేట్లు కొట్టుకుపోయాయని ఫేక్ ప్రచారాలు చేశారు. చివరికి సింగయ్యను చంపేసి ఆ నేరాన్ని కూడా ప్రభుత్వంపై నెట్టేందుకు ప్రయత్నించారు. వాళ్లే నేరం చేసి, వాళ్లే వివాదం సృష్టించి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం వారికి అలవాటుగా మారింది" అని మండిపడ్డారు. లక్షల పింఛన్లు తొలగించామని వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని నేతలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వ మంచి పనులపై చర్చ జరగకుండా చేసేందుకే వైసీపీ కుట్రలు చేస్తోందని, వాస్తవాలను ఉదాహరణలతో ప్రజలకు వివరిస్తూనే ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 6వ తేదీన అనంతపురంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరిట భారీ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, కింది స్థాయి నుంచి పై వరకు

## "వదల బొమ్మాళీ" అంటున్న వైసీపీని భూస్థాపితం చేయాలి: పెద్దాపురం సభలో చంద్రబాబు ఫైర్

* **పెద్దాపురంలో సీఎం చంద్రబాబు పర్యటన**
* **వైసీపీ చేసేవి విష రాజకీయాలంటూ విమర్శలు**
* **ఫేక్ ప్రచారాలే వైసీపీ సిద్ధాంతం అని ఆగ్రహం**
* **రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు**

**అమరావతి :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారాలు, రౌడీయిజం, తప్పుడు విధానాలనే సిద్ధాంతాలుగా చేసుకుని పనిచేస్తోందని, వారిది విషపూరిత రాజకీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెద్దాపురంలో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో వైసీపీ అనుసరించిన కుట్రపూరిత రాజకీయాలను పది కీలక సంఘటనలతో ప్రజల ముందుంచారు. ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైనా వైసీపీ తీరు మారలేదని, 'అరుంధతి' సినిమాలో భూతంలా 'నిన్ను వదల బొమ్మాళీ' అంటూ మళ్లీ ప్రజలను పీడించేందుకు ప్రయత్నిస్తోందని, అలాంటి పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గత 10 ఏళ్లలో జరిగిన ఓ 10 ఘటనలు మీకు చెబుతాను. వాటి ద్వారా మన రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోండి.

1. వివేకా హత్య కేసు: బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ.. అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ది పొందారా లేదా?

2. కోడి కత్తి డ్రామా: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఎలా ఆడారో.... అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరు గుర్తుతెచ్చుకోవాలి. దీన్ని మిస్టరీగా మార్చారు.

3. గులకరాయి దాడి: సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.

4. డయాఫ్రమ్ వాల్: అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై...ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.

5. పింఛన్ల నిలిపివేత: 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటి కెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. మండుటెండల్లో 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదరగొట్టారు.

6. సింగయ్య మృతి: పరామర్శల పేరుతో



యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారంటే ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి.

7. వీడియో మార్ఫింగ్: జనం తనకోసం ఎగబడుతున్నట్టుగా బిల్డప్ ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. నెల్లూరు పర్యటనలో బంగారుపాళ్యం జనాన్ని చూపించి మిక్స్ చేసి చూపించారు.

8. మునిగింది రాజధాని కాదు...వైసీపీ: రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ... అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావతిపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు... విష ప్రచారంలో వైసీపీ మునిగిపోయింది. రాజకీయంగాను పూర్తిగా మునిగిపోతుంది.

9. పెట్టుబడులు వద్దంటూ లేఖలు: తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు.

10. పింఛన్లపై తప్పుడు ప్రచారాలు: ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే...4 లక్షల పింఛన్లు తీసేశారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన వారి ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అలాంటి వారి పింఛన్లు తొలగిస్తాం.

ఇదీ... వైసీపీ నీచ రాజకీయం....ఇవి కేవలం 10 ఉదాహరణలు మాత్రమే. వాళ్ల రాజకీయం ఏంటో...వాళ్ల పోకడలు, విషపు ఆలోచనలు ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలి... 2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. మీరంతా పాతాళానికి తొక్కేసినా అరుంధతి సినిమాలో బూతం "నిన్ను వదల బొమ్మాళీ వదల" అంటూ వెనుక పడినట్లు మళ్లీ బయటకు వస్తున్నారు. పూర్తిగా భూ స్థాపితం చేయాల్సిందే... అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### మరో దుష్ప్రచారానికి తెరలేపారు!

ప్రస్తుతం పింఛన్ల వెరిఫికేషన్ జరుగుతుంటే, నాలుగు లక్షల పింఛన్లు తీసేశారంటూ మరో దుష్ప్రచారానికి తెరలేపారని అన్నారు. "వారి హయాంలో వేలమంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వాటిని మాత్రమే తొలగిస్తాం. అర్హులైన ఒక్కరి పింఛను కూడా తీసేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఒక తప్పుడు పోస్టు పెట్టడం, దాన్ని తమ అనుకూల మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయమని చంద్రబాబు విమర్శించారు. తమది అభివృద్ధి, సంక్షేమం, విజన్‌తో కూడిన రాజకీయమైతే, వైసీపీది అనర్థం, సంక్షోభం, క్రిమినల్ రాజకీయమని అభివర్ణించారు. ఇలాంటి పార్టీ రాష్ట్రానికి అవసరం లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# సురవరం మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

**- జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి**




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా శనివారం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా సాగిందన్నారు. మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని, 2012నుంచి 2019వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా 1998, 2004సంవత్సరాలలో 2పర్యాయలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని, ఆయన ఎంపీగా ఉన్న సమయంలో డిండి, నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు. ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని, అలాంటి నాయకుడు నేడు మన మధ్య లేకపోడం సిపిఐ పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి లోటన్నారు. ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలన్నారు. సురవరం పార్థీవదేహాన్ని హైదరాబాదులో హిమాయత్ నగర్ లో ముగ్దున్ భవన్ కు నేడు (ఆదివారం) ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రముఖుల, ప్రజల, పార్టీ కార్యకర్తల సందర్శనార్థం ఉంచుతారన్నారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో ర్యాలీగా బయలుదేరి గాంధీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల పరిశోధనార్థం అప్పజెపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ళ మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల బిక్షపతి, రెహమాన్, బెదరకోట యాదయ్య, గంగనబోయిన నర్సింహ్మ, ఉబ్బు దర్శన్, మేడి మహేష్, కే ఈశ్వర్, స్వామి, ఆరుట్ల బాబు, బి యాదయ్య, తిరిగి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా అభిషేక పూజలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏరియాలోని మారుతీ నగర్ కాలనీలోని శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాస ముగింపు శనివారాన్ని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ వ్యవస్థాపక కుటుంబీకులైన ముత్యాల సత్తిరెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ముత్యాల మోహన్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, ముత్యాల హనుమంత రెడ్డి, ముత్యాల రామ నరసమ్మ, ముత్యాల పుష్పలత, ముత్యాల ధనలక్ష్మి, సామెడి రాఘవరెడ్డిలు అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయం ఎంతో మహిమ కలిగిన ఆలయమన్నారు. కోరిన కోరికలను నెరవేరుస్తూ ఆంజనేయ స్వామి భక్తుల హృదయాలలో నిలిచిపోయిందన్నారు. ఆలయ అభివృద్ధికి ఇకపై కూడా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. భక్తులు సైతం భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస చారి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్త, మాజీ కౌన్సిలర్లు దండ అరుణ్ కుమార్, పోలోజు శ్రీధర్ బాబు, బొడిగె బాలకృష్ణ, ఆలయ ప్రతినిధులు గోశిక బిక్షపతి, నామని వీరేశం, ఎన్నం బాలరాజు, కలకుంట్ల శివ, కర్నాటి జనార్ధన్, అనమోని చంద్రయ్య, కొలను రామదాసు, తిరందాసు జగన్నాథ్, బొడిగ భాస్కర్, గోశిక ప్రభాకర్, సుంకి రవి, గుర్రం బాలరాజు, అనంతుల నరసింహ, నల్ల జంగయ్య, రాము, గర్దాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి




**: సీఐ మన్మధ కుమార్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విద్యార్థి దశలోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ అన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు చౌటుప్పల్ డివిజన్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గల గాంధీ పార్క్ లో ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళ సాధికారత అభివృద్ధి కేంద్రం వారి సహకారంతో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఇతర అంశాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్మధ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని మిస్ యూస్ చేయవద్దని, ఆన్ లైన్ గేమ్స్ ఆడొద్దని, గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ లో చాట్ చేయొద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. షీ టీమ్స్, గంజాయి, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, అదేవిధంగా ఎం ఆధార్ గురించి, పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితిలో మహిళలు టీ ఆప్స్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ 1930, 100నెంబర్ ద్వారా, మహిళలు 181నెంబర్ కూడా సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకొని చదువుకున్న పాఠశాలకు, ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ భార్గవ్, మహిళ సాధికారత అభివృద్ధి కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ శ్రీవాణి, డిస్క్ ఆఫీసర్ ప్రియాంక, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, శ్రీ చైతన్య పారామెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**- సీఐ మన్మధ కుమార్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విద్యార్థి దశలోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ అన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు చౌటుప్పల్ డివిజన్ ఏసిపి పి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గల గాంధీ పార్క్ లో ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళ సాధికారత అభివృద్ధి కేంద్రం వారి సహకారంతో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఇతర అంశాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్మధ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని మిస్ యూస్ చేయవద్దని, ఆన్ లైన్ గేమ్స్ ఆడొద్దని, గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ లో చాట్ చేయొద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. షీ టీమ్స్, గంజాయి, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, అదేవిధంగా ఎం ఆధార్ గురించి, పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితిలో మహిళలు టీ ఆప్స్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్1930,




100నెంబర్ ద్వారా, మహిళలు 181నెంబర్ కూడా సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకొని చదువుకున్న పాఠశాలకు, ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ భార్గవ్, మహిళ సాధికారత అభివృద్ధి కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ శ్రీవాణి, డిస్క్ ఆఫీసర్ ప్రియాంక, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, శ్రీ చైతన్య పారామెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం.. ప్రాణదాతలుగా మారండి

**- బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో రక్తదాన శిబిరం**

**- సీఐ మన్మధ కుమార్**




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరమైన సమయంలో రక్తదానం చేసి.. ప్రమాదాల బారిన పడిన వారి ప్రాణాలను కాపాడి ప్రాణదాతలుగా మారాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క పూర్వపు చీఫ్ ప్రకాష్ మణి దాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ హాజరై, రక్తదాన శిబిరాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి అర్హులన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని సూచించారు. ప్రమాదాలు జరిగిన అవసర సమయాల్లో రక్తం అందించడం ద్వారా క్షతగాతుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ భార్గవ్, బ్రహ్మ కుమారిస్ సెంటర్ ఇన్చార్జ్ స్వర్ణలత, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం, వాలంటరీస్ ముత్యాలు, లక్ష్మి, మురళి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ప్రజాస్ఫూర్తి , కాప్ర : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో సజావుగా జరగాలని ప్రజలకు సూచించారు. జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ అధ్యక్షతన కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి, లా అండ్ ఆర్డర్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఆర్అండ్బి, ఆరోగ్య శాఖ, TGSPDCL అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 రోజుల పాటు కొనసాగే గణేష్ నిమజ్జనోత్సవాలకు కాప్రా చెరువు, చర్లపల్లి చెరువుల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హైటెన్షన్ రోడ్లపై గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేయాలని, సమస్యలు తలెత్తకుండా సమయానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేటర్ ప్రభుదాస్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల లక్ష్మిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాస్ఫూర్తి , కాప్ర : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి తల్లి రేగళ్ల లక్ష్మిని పరామర్శించారు. మోకాళ్ల నొప్పితో బాధపడుతూ ఈసిఐఎల్లోని సూర్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## దేశానికి అనేక మంది ప్రజాఉద్యమకారులు అందించిన సురవరం

- **విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగిన సుధాకర్ రెడ్డి**
- **సురవరం ఆశయాలు, ఆలోచనలు* *ముందుకుతీసుకెళ్లేందుకు ప్రతినబూనుదాం**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం : పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడేందుకు అనేక మంది ప్రజా ఉద్యమనాయకులను దేశానికి అందించిన ఉత్తమమైన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని అయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించి మృతిచెందారు. అయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించిన అనంతరం సుధాకర్ రెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనుంచి ఉద్భవించి, విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగి నాయకుడు సుధాకర్ రెడ్డి అని, విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూనే అనేక మందిని ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడే నాయకులుగా తీర్చిదిద్దిన నాయకుడు సురవరం అని కొనియాడారు. కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా పోరాటాల్లోనూ, ప్రజల పక్షాన పార్లమెంటులోనూ తన వానిని వినిపించి పరిపూర్ణమైన నాయకుడిగా తన జీవితాన్ని గడిపాడని, కార్మికులు, కర్షకులు, పేదల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం అయన చేసిన పోరాటాలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఆర్థిక, సామాజిక, అసమానతలు లేని భారతావని నిర్మాణం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రపంచంలో మార్క్సిజం, కమ్యూనిజం తప్ప



మరొక సైద్ధాంతిక సిద్ధాంతేమేది సమాజంలో అంతరాలను తొలగించలేదని నమ్మి, ఆ వాస్తవాన్ని అనేక మందికి నాయకులకు అందించిన నాయకుడు సుధాకరరెడ్డి అని అన్నారు. కుల, మత, విద్వేషం లేని ఐక్య సామాజిక జీవనం గడపాలని కోరుకున్న నిజమైన దేశభక్తికలిగిన నాయకుడు సురవరం అని అన్నారు. అయన భౌతికంగా దూరమైనా అయన ఆలోచనలు, ఆశయాలు, అయన బాటలో నడుస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లడమే కమ్యూనిస్టు కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, సమైక్యతను, రాజ్యాంగాన్ని కాపాడే పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మరణాంతరం కూడా తన శరీరం, తన జీవితం మొత్తం భారతీయ సమాజానికి అందించిన నాయకుడు సుధాకర్ రెడ్డి అని, నేటితరం యువతరానికి అయన స్ఫూర్తి, ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అంగ్రభాగాన నిలిచి ముందుకెళుతుందని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

# రాలిపోయిన అరుణతార

- **జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి జోహార్ జోహార్**
- **సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు**
- **సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్**

హైదరాబాద్, (ప్రజాస్ఫూర్తి): ఒక తరం నిరంతరం కమ్యూనిజం కోసం పోరాడిన వ్యక్తి కమ్యూనిస్ట్ పార్టీ యోధుడు మార్క్స్ ఇజాన్ని ఆవహించిన గొప్ప మేధావి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు అని భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు నిజాంపేట్లో వారి ఫోటోకు పువ్వులమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతు కమ్యూనిస్టు సూత్రాలని పటించిన అనుభవశాలి నేటి తరం యువతకు మార్గదర్శకుడు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అని అన్నారు. నీ మాట నేటి తరానికి ఒక తూట అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా అలాగే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి పని చేశారు అని అన్నారు. రెండుసార్లు ఉమ్మడి నల్గొండ ఎంపీగా చేసి నిరంతరం పేద ప్రజలకు కోసం సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం కమ్యూనిజానికి తీరని లోటు అని అన్నారు. వారి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, విప్లవ వీరుడా అందుకో విప్లవ జోహార్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ యాదయ్య, టి.దస్తగిరి, శ్రీను, తరుణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మారుతీ మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి, కాప్ర: కుషాయిగూడ పోచమ్మదేవాలయ ప్రాంగణంలో శనివారం అమావాస్య అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. అన్నదాత ములుగు భాస్కర్ రెడ్డి సౌజన్యంతో మారుతీ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అన్నదానం అన్నిటికంటే మిన్నైన దానం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. మారుతీ మిత్ర మండలి అధ్యక్ష కార్యదర్శులు అశోక్ చారి, వరగంటి హనుమంత, కోశాధికారి మచ్చ బాబు గౌడ్, సిసిఎస్ ప్రతినిధి పద్మా రెడ్డి, ఆంజనేయులు, అల్లాదుర్గం సతీష్, సురేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, వేణు చారి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



అందోలు, ప్రజాస్ఫూర్తి: జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని రోళ్లపాడు గ్రామంలో ప్రోగ్రాం చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి పిల్లలు 28 మందికి పలకలు, బలపాలు, న్యూట్రిషన్ జ్యూస్ విద్యార్థులకు అందజేశారు. గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి రోగులకు వైద్య సేవలు అందించారు. పర్మెంటు ప్రాజెక్టు కింద జోగిపేటలోని డి.ఎన్.రెడ్డి ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న డయాబెటిస్ క్యాంపులో భాగంగా 25 మందికి షుగర్ టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ పిఆర్ఓ డాక్టర్ కె. అనంతరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు రవి శేఖర్ రెడ్డి, సంతోష్, సీనియర్ సభ్యులు రాచకొండ ప్రదీప్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

* **జిల్లా కలెక్టర్ మను చౌదరి**

మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి: విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారుచేయడాన్ని చూసి పర్యావరణాన్ని కాపాడుతున్నారని విద్యార్థులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అభినందించారు. కూకట్పల్లి జూనియర్, డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ మొత్తం విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ప్రిన్సిపల్ ని అడగగా ఇంటర్ 1200డిగ్రీ 1800మంది విద్యార్థులు ఉన్నారని మున్సిపల్ సమాధానం ఇచ్చారు. కాలేజీ బ్లాకులను నీటిని తిరిగి కలెక్టర్ పరిశీలించారు. వాటిలో కొన్ని పాత బ్లాకులను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న వాటిని కొత్త భవనాలను నిర్మించాలని సూచించారు. పక్కనే నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించి తరగతి గదులు ల్యాబ్లు సరిపోతున్నాయా అని ఆరా తీశారు. కాలేజీలో కొన్ని బ్లాక్లలో ఎలక్ట్రిక్ సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపల్ తెలుపగా విద్యుత్ శాఖ వారిని సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కాలేజీ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి కూకట్పల్లి తాసిల్దార్ స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుత్సవాలు జరుపుకోవాలి

- **శాంతి భద్రతలకై ప్రతీ ఒక్కరూ సహకరించాలి**
- **సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:
శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుత్సవాలు జరుపుకోవాలని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ సూచించారు. ముస్తాబాద్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గణేష్ ఆర్గనైజర్ సమావేశాన్ని ముస్తాబాద్ యాదవ సంఘంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచేలా పండగలను జరుపుకోవాలని, శాంతి భద్రతలకై ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. గతంతో పోలీస్తే ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిరంతర నిఘా ఉంటుందన్నారు. నిరంతరం ప్రతి విగ్రహం వద్ద బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదని, అలాగే జూదాన్ని నిర్వహించరాదని, బలవంతపు చందాలు తీసుకోరాదన్నారు. గణేషుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలని, ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదన్నారు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలని, ప్రమాదం జరగకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలన్నారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని, ప్రజలు అలాంటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా, అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ను అనుసరించాలని కోరారు.

## మట్టి విగ్రహాలు వాడుదాం — పర్యావరణాన్ని కాపాడుదాం

* **డివైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపు..**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని డివైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ విజ్ఞప్తి చేశారు. ఆయన కొత్తగూడెం లో జరిగిన భారత ప్రజాతంత్ర యోజన సమాఖ్య డివైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వల్ల జలమార్గాలు, చెరువులు, వాగులు, నదులు తీవ్రంగా కలుషితం అవుతున్నాయి. ఆ రసాయనాల ప్రభావం వల్ల చేపలతో పాటు నీటి జీవ వ్యవస్థ మొత్తం నాశనమవుతోంది. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాల వినియోగం తప్పనిసరి" అని అన్నారు. విగ్రహాల రూపకల్పనలోనూ, వాటి వినియోగంలోనూ స్థానిక కూలీలు, శిల్పులు, మట్టి




కార్మికులు ఆధారపడతారని, మట్టి విగ్రహాలు వాడటం వల్ల వారికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో యువతను పర్యావరణ పరిరక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోట రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు చందర్రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నప్రసాదం, పించను పంపిణీ కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి , కాప్ర : వాసవి మిత్రమండలి మేడ్చల్మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసిఐఎల్ ఎక్స్ రోడ్ వద్ద అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి జోన్ ఏసీపీ వై. వెంకట రెడ్డి, కుషాయిగూడ సీఐ వై. భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుషాయిగూడకు చెందిన పేద వృద్ధ మహిళలు మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి, పడకంటి కమలమ్మలకు ఈ నెల పించను రూపంలో ఒక్కొక్కరికి రూ.1వెయ్యి చొప్పున అందజేశారు. కార్యక్రమంలో వాసవి మిత్రమండలి అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్త, ఉపాధ్యక్షులు నంగునూరి అశోక్ గుప్త, తాటి శ్రీనివాస్ గుప్త, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో వాసవి మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానంపై ఉధృతమైన ఉద్యమాలను నిర్మించాలి

* **ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: టేకులపల్లి మండల మహాసభను జూనియర్ కాలేజిలో నిర్వహించడం జరిగినది. టేకులపల్లి మండల నాయకులు ఎ లోకేష్.అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా జిల్లా కార్యదర్శి జె. గణేష్. పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని, సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని, ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక వత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన ప్రభుత్వం స్పందించే దగ్గర లేదని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో విద్యారంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ సభలో ప్రసంగించగా నాయకులు ఎ. లోకేష్.బి. ప్రశాంత్. రాజేశ్వరి ఉష. దీపిక. సాయి కిరణ్ ఎం. ఉపేందర్ తిలక్ ఆనంద్ పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రాన్ని వీక్షించిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్




హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి: మూసాపేట్ లోని ఏసియన్ లక్ష్మీకళ శశికళ సినీ ప్రైడ్ లో యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ను ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ శనివారం వీక్షించారు, అనంతరం ఆయన మాట్లడుతూ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాతో పేపర్ లీకుల వల్ల విద్యార్థి, నిరుద్యోగులకు జరిగే నష్టాలు, నాణ్యత లేని విద్య వల్ల యువత ఎదుర్కొనే ఇబ్బందులను యూనివర్సిటీ పేపర్ లీకు సినిమాలో నారాయణమూర్తి అద్భుతంగా చూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు గారు మరియు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ గారు , మరియు విద్యార్థి విభాగం నాయకులు అభిజీత్ యాదవ్ , రాహుల్ సింగ్, మహేందర్, శ్రీకాంత్, విష్ణు తరితరాలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

: **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసీ కార్యాలయంలో శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

***ఉత్సవాల నిర్వహణ:**

అన్ని గణేష్ మండపాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం కోసం ముందస్తుగా పూర్తి వివరాలు అందించాల్సిందిగా చెప్పారు.

**భద్రతా చర్యలు:**

మండపాల విద్యుత్ ఏర్పాట్లకు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి. విద్యుత్ తీగలకు తగలకుండా



విగ్రహాల ఎత్తు నియంత్రణ. మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి అవసరం. నిమజ్జనం కోసం ప్రత్యేక రూట్ మ్యాప్, రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు.

***శాంతి భద్రతలు**

గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు-వర్గాల మనోభావాలను గౌరవించాలని అన్నారు. రెచ్చగొట్టే అంశాల నుండి దూరంగా ఉండాలని, ప్రశాంత వాతావరణం కాపాడాలని సూచించారు. ప్రతి మండపం వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

***పర్యావరణ పరిరక్షణ**

భక్తులు ప్లాస్టిక్ వాడరాదని, డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మట్టి గణపతులు వినియోగించాలని, పిఒపీ విగ్రహాలు పర్యావరణానికి హానికరమని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో ఉచిత మట్టి గణపతులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, విద్యా చందన, డిపిఓ చంద్రమౌళి, డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఆర్డీవో మధు, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ముస్తాబాద్ అభివృద్ధిని మరిచాయి

- **30 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని చెప్పి కాలక్షేపం**
- **పెద్ద చెరువు పర్యాటక కేంద్రంగా కాదు… మురికి కూపంగా మారింది**
- **బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ముస్తాబాద్ అభివృద్ధిని పూర్తిగా మరిచాయని బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ అన్నారు. ముస్తాబాద్ మండలంను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు శనివారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని కాలక్షేపం చేస్తున్నారని, వెంటనే ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా చెప్పి మురికి కూపంగా మార్చారని విమర్శించారు. పారిశుద్ధ్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పారిశుద్ధ్యం పకడ్బందీగా చేపట్టాలని పెద్ద చెరువులు పర్యాటక కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. యూరియా నిల్వలు, లెక్కలు చెప్పకుండా కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని, ఇక్కడి యూరియా వివరాలను రైతులకు వివరించాలని డిమాండ్ చేశారు. చిన్న పిల్లలకు టీకాలు వేయించడానికి ముస్తాబాద్ డబుల్ బెడ్ రూంలలో సెంటర్‌ను ఏర్పాటు చేశారని, ఆ స్థలానికి వెళ్లేందుకు ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆ సెంటర్‌ను ముస్తాబాద్ నడిబొడ్డున ఉన్న వెంకటేశ్వర దేవాలయం వద్ద ఉన్న గ్రామ చావడిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముస్తాబాద్‌లో నిరుపయోగంగా ఉన్న వైకుంఠ రథమును ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండలంలో ఎక్కడపడితే అక్కడ రోడ్డును తవ్వి అలాగే వదిలేస్తున్నారని, ఆ రోడ్డును యథావిధిగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులున్నారు.

## రంగులు మార్చే ఊసరవెల్లి ప్రత్యక్షం – ప్రాణధార ట్రస్ట్ రక్షణ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ బస్తీలో ఊసరవెల్లి కనిపించింది. రోడ్డును దాటుతుండగా అది ఉయ్యాలలా ఊగుతూ కాసేపు చిలకపచ్చ, మరికాసేపటికి ముదురు ఆకుపచ్చ, తరువాత నల్ల చారలతో రంగులు మార్చడం స్థానికులను ఆశ్చర్యపరిచింది. వీధి కుక్కలు దానిపై దాడి చేయడానికి ప్రయత్నించగా, స్థానికులు అడ్డుకొని ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్‌కు సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకొని ఊసరవెల్లిని సురక్షితంగా పట్టుకున్నారు. ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ "ప్రకృతిలో ఆకర్షణీయమైన జీవజాతులలో చాలా అంతరించిపోతున్నాయి. ఊసరవెల్లి కూడా ఆ జాబితాలో ఒకటి. రేపటి తరానికి ఇవి బొమ్మల్లో తప్ప ప్రత్యక్షంగా కనిపించే అవకాశం ఉండకపోవచ్చు" అన్నారు. అనంతరం ఆ ఊసరవెల్లిని అడవిలో విడిచిపెడతామని తెలిపారు.

## ప్రజలు పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన గణేష్ నవరాత్రుల భద్రత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శోభాయాత్రలలో డీజేలు, టపాసులు నిషేధమని కమిటీలకు తెలియజేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో ఖచ్చితత్వం పాటించాలని తెలిపారు. నేర విచారణ ,క్రమశిక్షణ ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షలు ఖాయం చేయాలని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణ ప్రతి స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించి ఇళ్లలో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు , సైబర్ నేరాలుగంజాయి, మట్కా, జూదం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, బాధితుల ఫిర్యాదులకు తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ,మద్యం డ్రైవింగ్ ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాల నియంత్రణకు డేటాసైన్స్ పరిజ్ఞానం

- **ఐఎస్‌బీతో టీజీసీఎస్‌బీ ఒప్పందం**

హైదరాబాద్: సైబర్‌నేరాల నియంత్రణకు తెలంగాణ సైబర్‌సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) పోలీసులు డేటాసైన్స్ పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. ఈ మేరకు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నేతృత్వంలోని ఐఎస్‌బీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డేటాసైన్స్ (ఐఐడీఎస్)తో శనివారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా డీజీపీ డా.జితేందర్ మాట్లాడుతూ..ఐఎస్‌బీ డేటాసైన్స్ నైపుణ్యాన్ని టీజీసీఎస్‌బీ ప్రాక్టికల్ అనుభవంతో జోడించి రాష్ట్రంలో సైబర్‌నేరాలను నియంత్రించాలని సంకల్పించామన్నారు. ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల మాట్లాడుతూ డేటాసైన్స్, ఏఐ ద్వారా ఆర్థిక భద్రతను పెంచడమే కాకుండా దర్యాప్తు అధికారులకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయెల్ మాట్లాడుతూ కేవలం సైబర్‌నేరాలను ఎదుర్కోవడమే కాకుండా భవిష్యత్తు ముప్పులను అంచనా వేసే విధానాలను రూపొందించాలనేది తమ లక్ష్యమన్నారు.



## సజావుగా గణేశ్ ఉత్సవాలు జరగాలని సూచనలు

- **నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: సీపీ సుధీర్ బాబు,**

ప్రజాస్ఫూర్తి , హైదరాబాద్ : రాచకొండ కమిషనరేట్ పరిధిలో గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లపై కమిషనర్ సుధీర్ బాబు, శనివారం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ వినాయక చవితి రాష్ట్రంలో జరిగే అతిపెద్ద పండుగలలో ఒకటి కావడంతో ఎక్కడా శాంతి భద్రతలకు భంగం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన, నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా పౌర విభాగాలు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్, రవాణా, వైద్య, నీటి పారుదల శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలలో క్రేన్లు, ఫ్లడ్‌లైట్లు, టెంట్లు, మొబైల్ టాయిలెట్లు, వైద్య సదుపాయాలు, తాగునీరు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని, చెరువుల వద్ద సీసీటీవీ కెమెరాలు, ప్రత్యేక పికెట్లు ఉండేలా చూడాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు.మండపాల్లో డీజేలకు అనుమతి లేదని స్పష్టంచేస్తూ, నిర్వాహకులు షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, క్యూలైన్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలందరూ గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా, సజావుగా జరుపుకోవాలని, నిమజ్జనం విజయవంతం అయ్యేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశాం అని సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీలు జి.నరసింహ రెడ్డి, అరవింద్ బాబు, ఇందిరా, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు కోర్టును సందర్శించిన జిల్లా జడ్జివసంత్ పాటిల్





ప్రజాస్ఫూర్తి ఇల్లందు : ఇల్లందు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఇల్లందు కోర్టును సందర్శించినారు. జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించినారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో మొక్కలు నాటినారు,గత ఐదు నెలలుగా నిర్మాణంలో ఉన్న మరమ్మత్తులు పనులను వారు పర్యవేక్షించినారు, పెండింగ్లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లను ఆదేశించారు. పలు రికార్డులు పరిశీలన చేసినారు అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇల్లందు కోర్టుకు కక్షిదారుల కొరకు న్యాయవాదుల కొరకు శౌచాలాయాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసినారు. అనంతరం తేనేటి విందు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి గారితో పాటు ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరు నరసయ్య దంతాల ఆనంద్, ఎస్. వి. నరసయ్య , పి. గోపీనాథ్, కే. నారాయణ, పి. బాలకృష్ణ, ఎస్. వెంకటేశ్వర్లు, బి. రవి కుమార్ నాయక్, ఎస్. సత్యనారాయణ దొర, ఎస్. బస్సీలాల్, ఏవో జె. కిరణ్ కుమార్, జిల్లా కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం శూన్య

- **గ్రామాల్లో కోతులు, కుక్కల దాడులో ఇబ్బంది పడుతున్న ప్రజలు***
- **గ్రామంలో తక్షణం పారిశుద్ధ్యం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్***



ప్రజాస్ఫూర్తి ఇల్లందు: ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మరియు కోతులు కుక్కలతో ఇబ్బంది పడుతున్నారు ప్రజల సమస్యల పరిష్కారం చేయాలి అని అన్నారు. పై అంశాల పై ఎం.పీ.ఓ కె.చిరంజీవి కి తెలుగుదేశం పార్టీ నుండి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమనగా దాదాపు రెండు సంవత్సరాల కాలం నుండి గ్రామాల్లో పారిశుధ్యం నిర్వీర్యం జరుగుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్న సమయంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గ్రామాల పరిస్థితి దీనమైపోయింది గ్రామాల్లో పిచ్చి మొక్కలు అడ్డగోలుగా పెరగటం, లైటింగ్ సరిగా లేకపోవడం, చెత్త ట్రాక్టర్లు తిప్పకపోవడం, సైడ్ డ్రైనేజీలు క్లీన్ చేయకపోవడం,బ్లీచింగ్ చల్లకపోవడం వల్ల దోమలతో ప్రతి ఇంట్లో ఇద్దరు ముగ్గురు జ్వరాలతో ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది. అలాగే గ్రామాల్లో ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు కోతుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కుక్కలు, కోతులు చిన్నపిల్లల పై వృద్ధుల పై దాడి చేస్తున్నాయని కోతలు వల్ల వారు కనీసం బయట ఇంట్లో ఎలాంటి పనులు చేసుకోలేని పరిస్థితిలో ఉందని వారు తెలిపారు.కోతులు మనుషులపై దాడి చేసి ఇంట్లో ఉన్న వస్తువులు తీసుకెళ్తున్నాయి కోతులు విపరీతంగా పెరిగిపోయి ఉన్నాయి వాటిని పట్టి అడవుల్లో వదిలే విధంగా చర్యలు తీసుకోవాలి ఇలా ఒకటేంటి అనేక సమస్యలతో గ్రామాలు నిర్వీర్యం అవుతున్నాయి కావున తమరు దయవుంచి గ్రామాలపై దృష్టి పెట్టి గ్రామాల పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీఓ కు తెలిపారు ఎంపీఓ మాట్లాడుతూ అని పంచాయతీలో పండ్లు జరుగుతున్నాయని కొన్ని పంచాయితీలో ఇబ్బందులు ఉన్నాయని వాటిని కూడా పూర్తిస్థాయిలో చేస్తామని ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అసలు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాలమలు బాలకృష్ణ, దేశవత్ శ్రీహరి, టిడిపి సీనియర్ నాయకులు కారు నరసన్న, మైఫా బాలరాజ్ ,వేమూరి సల్మాన్ రాజ్, కందిరవి, దగ్గుల లింగయ్య, పొదిలా శ్యామ్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు దాసరి గోపాలకృష్ణ,గుగులోత్ రాందాస్,దేవరకొండ నవీన్ గుగ్గల రాజేష్, ముక్కు శ్రీవెద్.

## ఎస్ ఆర్ లాబ్ లో భారీ ప్రమాదం

- **పేలిన రియాక్టర్, బయటకు చిమ్మిన కెమికల్**
- **రెండు ఫైర్ ఇంజన్ లతో మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్, పోలీస్ సిబ్బంది**
- **పరిశీలించిన ఏసిపి మధుసూదన్ రెడ్డి**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామపంచాయతీ అస్సోనిగూడెం గ్రామ పరిధిలోని ఎస్ఆర్ ల్యాబ్ పరిశ్రమలో శనివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పరిశ్రమలోని రియాక్టర్ పేలడంతో, పరిశ్రమలో నిల్వ ఉన్న రకరకాల కెమికల్స్ వేగంగా పరిశ్రమ బయటకు, రోడ్డుపైకి చిమ్మింది. భారీగా మంటలు చెలరేగాయి. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. పరిసర గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తేరుకున్న పరిశ్రమ యాజమాన్యం ఫైర్, పోలీస్ సిబ్బందికి సమాచారం అందించారు. చౌటుప్పల్, రావన్నపేట మండలాలకు చెందిన ఫైరింజన్లు పరిశ్రమకు చేరుకొని, మంటలను ఆర్పే ప్రయత్నం చేశాయి. మంటలు అదుపులోకి రాకపోగా, మంటలు ఎక్కువయ్యాయి. దీంతో ఫోమ్ సిలిండర్ల ద్వారా మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని పరిశ్రమ యాజమాన్యం తెలిపింది.

*** అదుపులోకి వచ్చిన మంటలు***

పరిశ్రమలో దాదాపు 9:30గంటలకు ప్రమాదం సంభవించగా, 10గంటల వరకే పరిశ్రమ వద్దకు చేరుకున్నాయి. దాదాపు రెండు గంటలు ఫైర్ ఇంజన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఫైర్ ఇంజన్ నీళ్లు, ఫోమ్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

*** ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమా..?***

ఎస్ ఆర్ ల్యాబ్ లో జరిగిన ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని పరిశ్రమ యాజమాన్యం చెబుతున్నారు. కానీ పరిసర గ్రామాల ప్రజలు మాత్రం షార్ట్ సర్క్యూట్ కాదని నిలదీస్తున్నారు. పరిశ్రమలో మాటిమాటికి ప్రమాదాలు జరగడం పట్ల అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

*** పరిశ్రమను సందర్శించిన ఏసిపి మధుసూదన్ రెడ్డి***

ఎస్.ఆర్ ల్యాబ్ లో ప్రమాదం గురించి తెలుసుకున్న ఏసిపి మధుసూదన్ రెడ్డి పరిశ్రమను సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మంటలు అదుపులోకి వస్తున్నాయా, ఎంత సమయం లో మంటలు అదుపులోకి వస్తాయని తెలుసుకున్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పరిశ్రమను సందర్శించారు. చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్, ఎస్ఐ ఉపేందర్ రెడ్డిలు మంటలు అదుపులోకి వచ్చే వరకు పరిశ్రమ వద్దే ఉన్నారు.






# చెన్నూరు ఎస్‌బీఐలో రూ.13.71 కోట్లు గోల్‌మాల్.. పోలీసులకు ఫిర్యాదు




చెన్నూరు: మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్‌బీఐ 2 బ్రాంచిలో బంగారం, నగదు భారీగా అపహరణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. బ్యాంకు అధికారుల ఆడిట్ నేపథ్యంలో ఈనెల 21న ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గత 3 రోజులుగా బ్యాంకు, పోలీసు అధికారులు విచారణ జరిపారు. రూ.12.61 కోట్ల విలువైన బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణకు గురైనట్లు తేలడంతో శనివారం బ్యాంకు అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన నరిగె రవీందర్ ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్నారు. అతడితో పాటు మరో తొమ్మిది మంది అనుమానితులను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నరిగె రవీందర్, కొంగండి బీరేశ్, నరిగె సరిత, నరిగె స్వర్ణలత అలియాస్ గోపు, ఉమ్మల సురేష్, కొదటి రాజశేఖర్, గౌడ సుమన్, ఎసంపల్లి సాయికిరణ్, ఎల్.సందీప్, మోత్కూరి రమ్యలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుని బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ రితీశ్‌కుమార్ గుప్తా స్థానిక బ్యాంకులో విలేకరులతో మాట్లాడుతూ.. జరిగిన ఘటనపై తాము పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బ్యాంకు ద్వారా వినియోగదారులకు ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## గ్రేటర్‌లో 2 లక్షల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ: మేయర్ విజయలక్ష్మి



హైదరాబాద్: గ్రేటర్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ విజయలక్ష్మి తెలిపారు. ప్రజలంతా పర్యావరణ హితంగా పండుగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ తరఫున 2 లక్షల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీకి సిద్ధం చేసినట్లు చెప్పారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి ఉద్యోగులు, సిబ్బందికి జీహెచ్‌ఎంసీ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గణేశ్ పండుగ కోసం 25 వేల మంది కార్మికులు మూడు షిఫ్టుల్లో విధుల్లో ఉంటారని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్యం, వీధిలైట్లు, చెట్ల తొలగింపు, రోడ్ల మరమ్మతులు, నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



## తాగు నీటిలో పురుగుల మందు.. నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన కలెక్టర్

భూపాలపల్లి: అధికారిపై కక్షతో గురుకుల పాఠశాల సిబ్బంది తాగునీటిలో పురుగుల మందు కలిపిన ఘటన జిల్లా కేంద్రం భూపాలపల్లిలో కలకలం రేపింది. పట్టణంలోని గురుకుల విద్యాలయంలో శుక్రవారం కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారి బి.వెంకన్నపై కక్షసాధింపు చర్యలో భాగంగా సైన్స్ టీచర్ రాజేందర్‌తోపాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులు, వంట మనిషి నలుగురూ కలిసి తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు విచారణలో తేలింది. నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ కరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు పరామర్శించారు. సైన్స్ టీచర్ రాజేందర్ తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు విద్యార్థులు.. కలెక్టర్, ఎస్పీకి తెలిపారు.




## ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసు.. మరో ఇద్దరు నిందితుల అరెస్టు

చందానగర్: హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రిన్స్‌కుమార్ భారతి, రోహిత్‌కుమార్ రజాక్‌లను గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 900 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఖజానా జ్యువెల్లర్స్ డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరిపింది రోహిత్‌కుమార్ రజాక్‌గా గుర్తించారు. ఈ ఇద్దరితో కలిపి ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిపారు.

## చౌటుప్పల్ మండలంలోని రసాయన పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

చౌటుప్పల్: యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం వద్ద ఉన్న ఎస్ఆర్ ల్యాబ్‌లో శనివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పరిశ్రమలో భారీగా మంటలు ఎగసిపడటంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించినట్టు గుర్తించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పుతున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు తెలిపారు.

## పదోతరగతి బాలికతో వివాహం..
## నిత్య పెళ్లికొడుకు కానిస్టేబుల్‌పై పోక్సో కేసు



సూర్యాపేట నేరవిభాగం: సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు ఇటీవల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

## ఈ నెల చివరిలోగా 37,877 మెట్రిక్ టన్నుల యూరియా



హైదరాబాద్: యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్న దృష్ట్యా.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇవాళ 6,543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని, ఈ నెల చివరి వరకు మరో 37,877 మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సచివాలయంలో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) సీఈఓ అలోక్ సింఘాల్, నాగార్జున ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్‌సీఎల్) తెలంగాణ సేల్స్ మేనేజర్ రాజేశ్‌తో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి రావాల్సిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తావించారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముందుగా కనీసం 50 శాతం యూరియా ఈ వారంలోనే ఆర్ఎఫ్‌సీఎల్, లేదా ఎన్ఎఫ్‌సీఎల్ నుంచి రాష్ట్రానికి పంపేలా చూడాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని స్పష్టం చేశారు. దానిపై స్పందించిన అలోక్ సింఘాల్ రైతుల అవసరాలను తీర్చడానికి యూరియా త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలి.. కేంద్రంపై విమర్శలు తగవు: ఎంపీ ఈటల



హైదరాబాద్: తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని భాజపా ఎంపీలుగా తాము కూడా కోరుకుంటామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. భాజపా ఎంపీలమైనప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్రంపై విమర్శలు చేయొద్దన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై సచివాలయంలో రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన అనంతరం ఈటల మీడియాతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని ఈటల పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రి పొంగులేటికి ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తయ్యే పరిస్థితి లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించక పోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదన్నారు.

## సహస్ర హత్య కేసు..
## కూకట్‌పల్లి పీఎస్ ముందు బాలిక తల్లిదండ్రుల ఆందోళన



హైదరాబాద్: కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే బంధువులు, స్థానికులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. మరోవైపు.. బాలిక తల్లిదండ్రులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. వారితో మాట్లాడి బాలిక హత్య వివరాలు తెలుసుకున్నారు.

## 'మఖ్దూం భవన్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు'.. సురవరం అంతిమయాత్ర



హైదరాబాద్: సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) శుక్రవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ నుంచి మఖ్దూం భవన్‌కు తరలించనున్నట్లు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూం భవన్‌లో భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమ యాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. వైద్యవిద్యార్థుల పరిశోధన కోసం సాయంత్రం 5 గంటలకు సురవరం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

# బ్యాంక్ మోసం కేసు..

## అనిల్ అంబానీ ఆఫీసుల్లో సీబీఐ సోదాలు



**ముంబై:** ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. మనీలాండరింగ్ ఆరోపణలతో అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలు చేపట్టింది. బ్యాంక్ మోసం కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్), అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ అధికారులు శనివారం సోదాలు చేస్తున్నారు.

మనీ లాండరింగ్ ఆరోపణలతో సంబంధమున్న రూ.2,000 కోట్ల మోసపూరిత ఎస్బీఐ రుణం కేసులో ఈ తనిఖీలు చేపట్టినట్టు సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. కాగా, 2017-19 మధ్య యస్ బ్యాంక్ నుంచి దాదాపు రూ.3 వేల కోట్ల రుణం తీసుకొని దారి మళ్లించారన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత నెల అనిల్ అంబానీ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే.

### ఫ్రాడ్‌గా గుర్తించిన ఎస్బీఐ

కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనిల్ అంబానీని ఇప్పటికే ఫ్రాడ్‌గా గుర్తించిన విషయం తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్, దాని అనుబంధ సంస్థలు ఎస్బీఐసహా ఆయా బ్యాంకుల నుంచి మొత్తం రూ.31,580 కోట్ల రుణాన్ని తీసుకున్నట్టు తాజా ఫైలింగ్‌నుబట్టి తెలుస్తున్నది. అయితే ఈ నిధులను దుర్వినియోగపర్చినట్టు తాము గుర్తించామని ఆర్‌కామ్‌కు పంపిన లేఖలో ఎస్బీఐ స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌కామ్ నడుచుకున్నట్టు పేర్కొన్న బ్యాంక్.. దీన్నో మోసపూరిత రుణంగా వర్గీకరించాలని తమ ఫ్రాడ్ ఐడెంటిఫికేషన్ కమిటీ తీర్మానించినట్టు తేల్చిచెప్పింది. ఇచ్చిన రుణంలో రూ.13,667.73 కోట్లను రుణ చెల్లింపులు, ఇతర అవసరాలకు వాడుకోవాలని.. అలాగే రూ.12,692.31 కోట్లను కనెక్టెడ్ పార్టీల చెల్లింపులకు వినియోగించాలన్నది నిబంధన. కానీ 2016లో రుణ చెల్లింపులకు రూ.6,265.85 కోట్లను, కనెక్టెడ్ పార్టీలకు రూ.5,501.56 కోట్లనే ఇచ్చారని ఎస్బీఐ చెప్తున్నది. దేనా బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.250 కోట్ల రుణం, ఐఐఎఫ్‌సీఎల్ నుంచి పొందిన రూ.248 కోట్ల రుణాలకు సంబంధించి కూడా ఇదే అవకతవకల్ని గుర్తించినట్టు సమాచారం. కాగా, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఏదైనా ఖాతాను మోసంగా ప్రకటిస్తే.. 21 రోజుల్లోగా ఆ వివరాలను ఆర్బీఐకి నివేదించాల్సి ఉంటుంది. అంతేగాక పోలీసులు లేదా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు ఫిర్యాదు చేయాలి.

# ఇక ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినం..

## చెల్లించని చలాన్‌లపై మరిన్ని ఛార్జీలు!



**లక్నో:** ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ఇప్పుడు చెల్లించాల్సిన చలాన్లపై భారీ జరిమానాలు విధించడానికి సన్నాహాలు చేస్తోంది. దీని కోసం శాఖ 1 నెల కాలపరిమితిని నిర్ణయించింది. ఆ శాఖ అధికారి ప్రకారం.. ఆగస్టు 10 నుండి చలాన్ వసూలు చేసే కొత్త విధానం అమలులోకి వచ్చింది.

ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ట్రాఫిక్ నిబంధనల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. మీరు ఉత్తరప్రదేశ్‌లో ఉండి వాహనం నడుపుతున్నప్పుడు చలాన్ జారీ చేస్తే వెంటనే దానిని చెల్లించాలి. ఎందుకంటే ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ఇప్పుడు చెల్లించాల్సిన చలాన్లపై భారీ జరిమానా విధించడానికి సిద్ధమవుతోంది. దీని కోసం శాఖ 1 నెల కాలపరిమితిని నిర్ణయించింది.

అంటే, యుపిలో జారీ చేసిన ఒక నెలలోపు చలాన్‌ను చెల్లించడం తప్పనిసరి. లేకుంటే ఆ తర్వాత ఆలస్య రుసుము విధించే నిబంధన ఉంది. ఈ నియమాన్ని పాటించడంలో ఆలస్యం చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఈ కొత్త నియమం ఇప్పుడు అమలు చేస్తోంది. మీ వాహనం చలాన్‌లను సకాలంలో చెల్లించుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి నిబంధనలు రానున్న రోజులలో అన్ని రాష్ట్రాలలో కూడా అమలు అయ్యే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఆగస్టు 10 నుండి కొత్త చలాన్ రికవరీ విధానం అమలులోకి వచ్చిందని రవాణా కమిషనర్ బ్రజేష్ నారాయణ్ సింగ్ తెలిపారు. ఈ ఆలస్య రుసుము చలాన్ మొత్తంలో 5 నుండి 10 శాతం వరకు ఉంటుంది. అంటే రూ. 1,000 చలాన్ జారీ చేస్తే దానిపై రూ. 50 నుండి రూ. 100 వరకు ఆలస్యంగా జరిమానా విధించవచ్చు.

డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఇప్పుడు వాట్సాప్ చాట్‌బాట్ (8005441222) ద్వారా వాహన యజమానుల మొబైల్‌కు నేరుగా ఈ-చలాన్ నోటీసు పంపుతున్నారు ఆ రాష్ట్ర ట్రాఫిక్ పోలీసులు. మొదటి దశలో జనవరి 2024 నుండి జూలై 2025 వరకు ఉన్న చలాన్‌ల గురించి సమాచారం పంపిస్తారని డిపార్ట్‌మెంట్ చెబుతోంది. దీని తర్వాత రెండవ దశలో 2022, 2023 సంవత్సరాల పెండింగ్ చలాన్‌ల గురించి సమాచారం కూడా అందుతుంది. దీనితో పాటు వాహన యజమానులు చాట్‌బాట్ ద్వారా తమ చలాన్‌ను తనిఖీ చేయవచ్చు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పౌరుల సౌలభ్యం కోసం ఈ-చలాన్ వ్యవస్థను ప్రారంభించింది. దీని సహాయంతో వాహన యజమానులు ఇంట్లో కూర్చొని చలాన్ చెల్లించవచ్చు. వారు ఏ కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం లేదు. దీని కోసం మీరు రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించి మీ చలాన్‌ను తనిఖీ చేయవచ్చు. ఏదైనా చలాన్ జారీ అయితే ఉంటే, మీరు వెంటనే ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు.

# వాహనదారులకు గుడ్‌న్యూస్..

## ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ ట్యాక్స్ మినహాయింపు




**ముంబై:** ముంబైలోని అటల్ సేతుపై ఎలక్ట్రిక్ వాహనాలు ఇకపై టోల్ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం దీని గురించి సమాచారం ఇచ్చింది. గతంలో ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్‌గా పిలువబడే అటల్ సేతు దేశంలోనే అతి పొడవైన సముద్ర వంతెన.

**ఎవరికి మినహాయింపు లభిస్తుంది?:** రాష్ట్ర రవాణా బస్సులతో పాటు ప్రైవేట్ కంపెనీల ఎలక్ట్రిక్ బస్సులు కూడా ఈ మినహాయింపు ఉందని పట్టణాభివృద్ధి శాఖ గురువారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది.

**పాత నిబంధనలో ఏం మారింది?:** ఈ నిర్ణయం మహారాష్ట్ర మోటారు వాహన పన్ను చట్టం, 1958 ప్రకారం తీసుకున్నారు. గతంలో జనవరి 31, 2024న ఒక నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిలో అటల్ సేతుపై అన్ని రకాల వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేయాలనే నియమం ఉంది. కానీ ఇప్పుడు దానిని మార్చడం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలను టోల్ పన్ను నుండి మినహాయించారు.

మేలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అమలులోకి వచ్చింది. ఈ ఏడాది మే నెలలోనే రాష్ట్ర హోం శాఖ ఎలక్ట్రిక్ కార్లు, బస్సులను టోల్ పన్ను నుండి మినహాయించాలని నిర్ణయించింది. గురువారం జారీ చేసిన ఉత్తర్వుల తర్వాత, శివాజీ నగర్, గవాన్ టోల్ ప్లాజాలలో కూడా ఈ నిబంధన అమలు చేశారు.

# అనారోగ్యంతో కెప్టెన్సీకి దూరమైన గిల్..

## బాధ్యతలు అతడికేనా..?



**న్యూఢిల్లీ:** టెస్టు సారథిగా తొలి సిరీస్‌లోనే తన ముద్ర వేసిన శుభ్‌మన్ గిల్ బ్యాటర్‌గానూ గొప్పగా రాణించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్లకు కౌంటర్ ఇవ్వడంతో పాటు.. తన కూల్ కెప్టెన్సీతో తగిన నాయకుడు దొరికాడనే ప్రశంసలు అందుకున్నాడు. అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీలో సూపర్ ఫామ్‌తో చెలరేగిన గిల్ దేశవాళీ క్రికెట్‌లో దంచేస్తాడని అనుకున్నారంతా. దులీప్ ట్రోఫీలో కెప్టెన్‌గా తమ జట్టును టీమిండియా ప్రిన్స్ అలవోకగా గెలిపిస్తాడనుకుంది నార్త్ జోన్ . కానీ. ఈ స్టార్ ప్లేయర్ అనారోగ్యం కారణంగా ఈ టోర్నీకి దూరమయ్యాడు.

దేశవాళీ క్రికెట్ 2025-26 సీజన్‌లో మొదటిదైన దులీప్ ట్రోఫీ ఆగస్టు 28న మొదలవ్వనుంది. జోన్ల ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో నార్త్ జోన్ జట్టు శుభ్‌మన్ గిల్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఇంగ్లండ్‌లో ఇరగదీసిన అతడికి కెప్టెన్సీ కట్టబెట్టి.. పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. కానీ, తీరా టోర్నీకి ఐదు రోజుల ముందు గిల్ అనారోగ్యానికి గురయ్యాడు. ఫిజియోథెరపిస్ట్‌లు అతడిని పరీక్షించి కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దాంతో.. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్‌లోపు కోలుకొని, ఫిట్‌నెస్ సాధించాలనుకుంటున్నాడు భారత సారథి.

ప్రస్తుతం ఛండీగఢ్‌లోని తన ఇంట్లో సేద తీరుతున్న గిల్ తన ఆరోగ్యం మెరుగయ్యాక నెట్స్‌లో ప్రాక్టీస్ షురూ చేయనున్నాడు. దులీప్ ట్రోఫీకి శుభ్‌మన్ గిల్ దూరమైనందున వైస్ కెప్టెన్‌గా ఎంపికైన అంకిత్ కుమార్ నార్త్ జోన్ జట్టును నడిపించే అవకాశముంది. ఆసియా కప్ స్క్వాడ్‌లోని పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాలు కూడా ఒకే ఒక మ్యాచ్ ఆడనున్నారు. యూఏఈకి వెళ్లడానికి ముందు ఇద్దరూ ఈస్ట్ జోన్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగుతారు.

**నార్త్ జోన్ స్క్వాడ్ :** శుభ్‌మన్ గిల్(కెప్టెన్), శుభం ఖజురియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, యశ్ దయాల్, అంకిత్ కల్సి, నిశాంత్ సింధు, సాహిల్ లొత్రా, మయాంక్ దగర్, యధ్‌వీర్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, అన్షుల్ కంభోజ్, అఖీబ్ నబీ, కన్హయ్య వధావన్ (వికెట్ కీపర్).

**రీప్లేస్‌మెంట్స్ :** ఒకవేళ గిల్, అర్ష్‌దీప్, హర్షిత్‌లు ఆసియాకప్ స్క్వాడ్‌కు ఎంపికైతే వీళ్ల స్థానాన్ని భర్తీ చేసేందుకు ముగ్గురిని ఎంపిక చేశారు సెలెక్టర్లు. శుభం రొహిల్లా (గిల్), గుర్నూర్ (అర్ష్‌దీప్ సింగ్), అనుజ్ థక్రాల్ (హర్షిత్ రానా).

# చాహల్ పోస్ట్ కాపీ కొట్టిన ఆర్‌జే మహ్‌వశ్..

## మళ్లీ తెరపైకి డేటింగ్ వ్యవహారం!

**న్యూఢిల్లీ:** ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్జే మహ్‌వశ్‌తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు





చక్కర్లు కొడుతున్నాయి. గత ఏడాది దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ వార్తలకు బలం చేకురింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచే కాకుండా పలు ఈవెంట్స్‌లో కూడా ఇద్దరూ జంటగానే మెరిశారు. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తూ మరో కొత్త పోస్ట్ పెట్టింది మహ్‌వశ్.

ఇటీవల క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఒక మ్యాచ్‌కి ముందు మ్యాచ్ డే జై మాతాజీ అంటూ పోస్ట్ పెట్టగా.. మహ్వాష్ కూడా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో చాహల్ పెట్టిన క్యాప్షన్‌తో పోస్ట్ పెట్టింది. మహ్వాష్, తాను సహ-యజమానిగా ఉన్న ఛాంపియన్స్ లీగ్ 10 టీమ్ 'సుప్రీమ్ స్ట్రైకర్స్' మ్యాచ్ సందర్భంగా మ్యాచ్ డే జై మాతాజీ పోస్ట్ చేసింది. దీంతో వీరిద్దరూ మధ్య సీక్రెట్ రిలేషన్ నడుస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

ధనశ్రీ 2020 డిసెంబర్ 22న చాహల్‌ను వివాహం చేసుకుంది. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇద్దరి మధ్య వచ్చిన మనస్పర్థలు విడాకులకు దారి తీశాయి. 2020లో వీరి వివాహం జరగగా 2022 నుంచే ఈ ఇద్దరూ విడివిడిగా ఉంటున్న ఈ జంట ఈ ఏడాది ఫిబ్రవరిలో ముంబై ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇక ఈ ఏడాది మార్చి 20న వీరికి విడాకులు మంజూరయ్యాయి.

# అర్జెంటీనాతో ఫ్రెండ్లీ మ్యాచ్..

## కేరళకు వస్తున్న మెస్సీ

**తిరువనంతపురం:** ప్రఖ్యాత ఫుట్‌బాల్ ప్లేయర్, అర్జెంటీనా జట్టు ఆటగాడు లియోనిల్ మెస్సీ కేరళకు రానున్నాడు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వీ అబ్దుర్‌రహిమాన్ తెలిపారు. ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆడేందుకు అతను



కేరళ వస్తున్నట్లు చెప్పారు. నవంబర్ నెలలో ఆ ప్లేయర్ కేరళలో టూరు చేయనున్నాడు. తాజాగా అర్జెంటీనా ఫుట్‌బాల్ సంఘం కూడా ప్రకటన చేసింది. లియోనల్ స్కాలోనీ నేతృత్వంలోని జాతీయ జట్టు పలు ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడనున్నట్లు ఏఎఫ్ఏ చెప్పింది. దానిలో భాగంగానే లువాండా, అంగోలా, కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఉంటాయని పేర్కొన్నది. కేరళలో జరిగే స్నేహపూర్వక మ్యాచ్‌ను అక్టోబర్ లేదా నవంబర్‌లో నిర్వహించాలని లిఖితపూర్వక లేఖ కూడా ఇచ్చినట్లు కేరళ మంత్రి తెలిపారు.

నవంబర్ 10 నుంచి 18వ తేదీ మధ్య కొచ్చిలో ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. కేరళలో అర్జెంటీనా జట్టుకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువగా ఉన్నది. 2011లో ఓసారి అర్జెంటీనా జట్టు ఇండియాలో పర్యటించింది. అప్పుడు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో వెనిజులాతో ఆడింది.

# శ్రీలంక క్రికెట్‌లో నవతరం..

## ప్రత్యర్థులుగా దిగ్గజాల వారసులు

**కొలంబో:** ప్రపంచ క్రికెట్‌లో వారసత్వం కొత్తేమీ కాదు. తమ తండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ అంతర్జాతీయ క్రికెట్‌లో మెరిసిన కుర్రాళ్లు చాలామందే. ఇప్పుడు శ్రీలంక నుంచి మరోతరం రాకెట్‌లా దూసుకొస్తోంది. ఆ దేశ దిగ్గజాలు ముత్తయ్య మురళీధరన్, సన్ జయసూర్య కుమారులు క్లబ్ క్రికెట్‌లో తలపడుతున్నారు. 'ఎస్ఎస్‌సీ' క్లబ్‌కు జయసూర్య తనయుడు రనుక్ జయసూర్య, 'తమిళ్ యూనియన్' జట్టుకు నరేన్ మురళీధరన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దాంతో.. లెజెండరీ ఆటగాళ్ల వారసుల పోరును చూసేందుకు అభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు.

శ్రీలంక క్రికెట్‌కు విశేష సేవలందించిన జయసూర్య, మురళీధరన్ ఇద్దరూ ఇద్దరే. ఒకరేమో విధ్వంసక ఓపెనర్‌గా చెలరేగి ఆడితే.. మరొకరు బంతితో మ్యాజిక్ చేశారు. సుదీర్ఘ కాలం జట్టు విజయాల్లో కీలకమైన ఈ ఇద్దరూ రిటైర్మెంట్ తర్వాత తమ వారసులను తీర్చిదిద్దే పనిలో విజయవంతం అయ్యారు. 'పీ.సారా ఓవల్ మైదానంలో ఈరోజు ముఖ్యమైన క్లబ్ క్రికెట్ మ్యాచ్ జరుగనుంది. ఎస్ఎస్‌సీ, తమిళ్ యూనియన్ మధ్య జరిగే ఈ మ్యాచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ఎస్ఎస్‌సీ జట్టుకు వెటరన్ జయసూర్య కుమారుడు రనుక్, తమిళ్ యూనియన్ టీమ్‌కు మురళీధన్ కొడుకు నరేన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు దిగ్గజాల వారసులు మైదానంలో తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు' అని ఎక్స్ పోస్ట్‌లో ఒక యూజర్ వెల్లడించాడు.



### అంచనాలు అందుకుంటారా..!

స్పిన్ లెజెండ్ మురళీధరన్ కుమారుడైన నరేన్ నాలుగు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల్లో 11 పరుగులు చేసి రెండు వికెట్లు తీశాడు. కానీ, అతడి తండ్రి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్ల వీరుడిగా చరిత్ర సృష్టించాడు. మిస్టరీ బౌలింగ్‌తో బ్యాటర్లను వణికించిన ముత్తయ్య.. వన్డేల్లో 534 వికెట్లు తీశాడు. టెస్టుల్లో 800 వికెట్లతో ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పాడీ వెటరన్. జయసూర్య కుమారుడు రనుక్ ఇప్పుడిప్పుడే స్టార్‌గా ఎదుగుతున్నాడు. అతడి తండ్రి జయసూర్య వన్డేల్లో 13,430 రన్స్.. టెస్టుల్లో 6,973 పరుగులు సాధించాడు. ఆల్‌రౌండర్ అయిన అతడు వన్డేల్లో 323 వికెట్లు, టెస్టుల్లో 98 వికెట్లు పడగొట్టాడు.

# కాంతారా ప్రీక్వెల్ ద్వారా వంద కోట్లపై దృష్టి



**టాకీస్:** కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్-ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్విట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎ÷-జగైట్ చేసే సాలిడ్ కంటెంట్, -ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న. మరి ఈ రూ.100 కోట్ల డీల్ నిజంగా జరుగుతుందా? లేక ఇది కేవలం మార్కెటింగ్ హైప్ మాత్రమేనా? అన్నది చూడాలి.

## కింగ్డమ్ నుంచి అన్నా ...పాట విడుదల




**టాకీస్:** విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.

## రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

### నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం

### నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్

**టాకీస్:** బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపోందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా.






రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.



# బేబమ్మకు కోలీవుడ్‌లో వరుస ఆఫర్స్..

### అమ్మడు జోరు ఇప్పట్లో ఆగేలా లేదుగా..

టాకీస్: తెలుగు తెరపై మొదటి సినిమాతోనే సంచలనం సృష్టించిన ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. చిన్న వయసులోనే తెరంగేట్రం చేసి ఫస్ట్ మూవీతోనే ఓ ఊపు ఊపేసిన తారల గురించి చెప్పక్కర్లేదు. ఈ హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే. తొలి చిత్రం హిట్టైనా ఇప్పుడు అవకాశాల కోసమే ఎదురుచూస్తుంది. కానీ తమిళంలో మాత్రం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఫస్ట్ మూవీతోనే తెలుగులో సంచలన విజయం సాధించింది. తక్కువ సమయంలోనే సౌత్ ఇండస్ట్రీలో విపరీతమైన ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. దీంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస అవకాశాలు వచ్చాయి. కానీ ఆ తర్వాత అదృష్టం కలిసిరాలేదు. కృతిశెట్టి... తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేని పేరు. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఒక్క సినిమాతో కుర్రాళ్ల హృదయాలను దోచేసింది. ఉప్పెన సినిమా తర్వాత తెలుగులో ఆమె ఫాలోయింగ్ ఓ రేంజ్ లో పెరిగిపోయింది. దీంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. వరుసగా మూడు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న ఈ చిన్నది.. నెమ్మదిగా వరుస డిజాస్టర్స్ అందుకుంది. ఇప్పుడు తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం తమిళంలో మూడు సినిమాల్లో నటిస్తుంది. కార్తీ, రవిమోహన్, ప్రదీప్ రంగనాథ్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది కృతి శెట్టి. ఈ సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే. ప్రదీప్ రంగనాథ్ జోడిగా చేసిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ సినిమా వచ్చే నెల 18న రిలీజ్ కానుంది. అలాగే కార్తీ, రవి మోహన్ సరసన నటిస్తున్న సినిమాలపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి.

# కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం

### తండ్రి కమల్ గురించి శృతిహాసన్



**టాకీస్:** సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండ్‌డ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దాని ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే - కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు-బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు-కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷-టస్టైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, -టెక్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు- స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా

### తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

**టాకీస్:** ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటున్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ- 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటుడు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.